Regd. No. R. 18.          విడి ప్రతి 30 పైసలు          శుక్రవారం 29-12-72

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44     సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి     సంచిక 52

"శోధన్"
వుడ్ ప్రైమర్
క్రొత్తకొయ్యకు కవచంలాంటిది
మొట్టమొదట పూయుటకు ప్రత్యే
కంగా తయారుచేయబడిన రంగు
ఎండవానలనుండి కొయ్యను కాపా
డును తయారుచేయువారు:
శోధన్ పెయింట్సు,
శోధన్ నగర్ - నెల్లూరు-3
పోను నెం. 506

నెల్లూరు శ్రీలీలామహల్ లో
Now Running 2nd
House Full Week
G. P. Sippy's
Seeta Aur Geeta
సీతా ఔర్ గీతా (హిందీ)
ధర్మేంద్ర, హేమమాలిని, సంజీవ
కుమార్ నటించిన కలర్ చిత్రం.

# నెల్లూరులో ఎం.ఎల్.ఏ.ల ముట్టడి!

## తిరుపతి సమావేశానికికూడా ఎవ్వరూ పోకపోవచ్చునట

నెల్లూరు జిల్లాలోకూడా సమైక్యతావాదులనండి -ముఖ్యమంత్రి వర్గీయులనండి - కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ లపై ముట్టడి ప్రారంభమైంది 27 తేది కోవూరు శాసనసభ్యుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిని వారి స్వగ్రామమైన రామన్నపాళెంలోనే దిగ్బంధనం చేశారు; విద్యార్థులు, ఎన్. జి. ఓ. లే కాకుండా; జి. ప. ఛేర్మన్ మేగోటి, రాజ్యసభసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, ఎం. ఎల్. సి. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ప్రభృతులు ఆ సమయంలో అక్కడ ప్రత్యక్షం కావడం విశేషం.

నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ వెంకటరెడ్డిగారిని 28 తేది కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఎన్. జి. ఓ. నాయకులు కలుసుకున్నారు— బయట బలగం పెద్దగానే వుణ్ణింది.

ఈ ఇద్దరూ ఇటీవల నెల్లూరులో లేరు; పార్టీ మీటింగుకుపోయి హైదరాబాదులోనే వుండినారు. వీరికోసం వుద్యమకారులు నిరీక్షిస్తుండినారేమో, వచ్చిన మరురోజే పట్టుకున్నారు!

రామచంద్రారెడ్డిగారి వద్దకు 27 తేది వుదయం పదకొండు పన్నెండు గంటల ప్రాంతంలో కోవూరునుండి ఒక లారీలో విద్యార్థులు, తదితరులు రామన్నపాళెం చేరుకున్నారు. వేరుగా పోయారో, వారితోపాటే వెళ్ళారోకాని, కోవూరు సమితిప్రెసిడెంటు శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి కూడా అక్కడకు చేరుకున్నారు. మరి కొంతసేపటికి నెల్లూరునుండి ఎన్. జి. ఓ. నాయకులు, తదితరులు చేరారట. మరి కొంతసేపటికి మేగోటి, గునుపాటి, కె. వి. ఆర్. చేరారట. ఇంకొంతసేపటికి శ్రీ పాపిరెడ్డిగారొచ్చారట మధ్యలో కార్పొరేషన్ ఇండస్ట్రీస్ ప్రెసిడెంటు శ్రీ ఓ. సి. సుబ్బారాయుడు బృందం వచ్చిందట మొదట కోవూరు విద్యార్థి బృందం రామచంద్రారెడ్డిని ఒక కాగితం మీద సంతకం పెట్టమన్నారట; ఆయన పెట్టలేదట పాపిరెడ్డిగారు ఇంకో కాగితం మీద చేవాలు చేయమన్నాడట; దానికీ తిరస్కరించారట. బయట రామచంద్రారెడ్డిగారు తిరుపతి సమావేశానికి పోవాలని, ప్రత్యేక రాష్ట్రవాదినని వ్రకటించాలని, జై ఆంధ్ర అనాలని, ఇంటికి జండా కట్టుకోవాలని రకరకాల నినాదాలు, రభసలు. ఎన్. జి. ఓ. నాయకులు మాత్రం సామ్యంగా షద్యమానికి నాయకత్వం వహించవలసిందిగా కోరారట ఒకవైపు వాగ్వాదాలు, ఇంకోవైపు నినాదాలు మేగోటి, గునుపాటిగారలు మధ్యవర్తిత్వం నెరపారట. రామచంద్రారెడ్డిగారిచే జై ఆంధ్ర అని పించారట, జండా పట్టించారట ఈవిధంగా బలవంతంగా చేయించడం

—కాపవ 7వ పేజీలో



"నేను సమైక్యతావాదిని—
అది నా దృఢనిశ్చయం—
అందులో మార్పులేదు"



జై ఆంధ్ర అనిపించారు—
జండా పట్టించారు—
కాని బలవంతంగానేనట!

## నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు (ఫోన్ నెం. 838) నెల్లూరు.

పండుగసమయంలో ముఖ్యంగా అందరినీ ఆకర్షించేవి అందమైన వస్త్రాలు, అందరికి అన్నిసమయాలలో పనికివచ్చు పట్టుచీరెలు, సూటింగులు, షర్టింగులు మీ అందాన్ని మరింత శోభాయమానంగా యినుమడింపజేయు సరికొత్త డిజైనుల వస్త్రాలు సప్లయి చేయుటలో నగరములో ప్రసిద్ధిగాంచిన వస్త్రాలయం.

క్రొత్తసంవత్సరము, సంక్రాంతి పండుగలకు సరిక్రొత్త డిజైన్లు వచ్చియున్నవి.

మా పంచమ వార్షికోత్సవ సందర్భమున
తామందరికి మా శుభాకాంక్షలు.

# శాంతి చర్చలు—మారణ హోమాలు!

## వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విచిత్రమైన విధానం!

వియత్నాం పూర్తిగా నాశనమైపోయే వరకు దానిమీద బాంబువర్షం ఆగేట్టుగా లేదు. రష్యా, చైనాలతో సఖ్యం పెంచుకున్న అమెరికా, శాంతికై వియత్నాం ప్రతినిధులతో చర్చలు సాగిస్తూనే, వియత్నాం మీద దారుణమైన దాడులను చేస్తున్నది. ఈ పక్షం రోజులే కేవలం తాత్కాలికంగా మళ్ళీ దాడులు ఆగి, శాంతి సంప్రదింపులు కొనసాగవచ్చును. ఈ గొడవకు కారణం?

వియత్నాం కమ్యూనిస్టుపార్టీ పాలించే దేశమైనా, అది స్వతంత్రసీమ అందువలన, అది ఏనాటికైనా ఒక కొత్త యుగోస్లావియా కావచ్చును. రుమేనియా దృష్టాంతంకూడా ఎదుట వున్నది. ఆ రెండు దేశాలకు వలెనే ఇక్కడకూడా ఒక గట్టి నాయకుడుండెను. మార్షల్ టిటో, చౌసెస్కూ యుగోస్లావియా, రుమేనియా రాజ్యాలకు సాటిలేని నాయకులైవుంటే, హో-చి-మిన్ వియత్నాం నాయకుడై వుండెను. మావోకు సైతం ఏమాత్రం తీసిపోని శక్తి ఆయనలో వుండెనని ఎర్రటి ప్రపంచమంతా విశ్వసించింది. అటువంటి సీమను కేవలం 'శమ' సీమగా యెంచి అన్నివిధాలా సాయపడడానికి సహజంగా రష్యా, చైనాలు అమితోత్సాహాన్ని ప్రదర్శించవు; కాని, సాటి రాజ్యాల సీమకు సాయపడకపోవు. ఈ రెండు ప్రవృత్తుల మధ్య ఎంత సాయాన్ని రష్యా-చైనా లందించగలవో అంత సాయాన్ని ఆ పెద్ద రాజ్యాలు అందజేస్తూనేవున్నవి.

ఈలోగా, రష్యా-చైనాల పరస్పర కలహంవలన, ఈ సాయంకూడా కొంత కుంటుపడినది. మళ్ళీ ఇప్పుడు రెండు రాజ్యాల సాయం అందుతున్నదని వినికిడి.

ఇక అమెరికా వైఖరి: ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుగనక, దక్షిణవియత్నాం కమ్యూనిస్టేతరం గనక దక్షిణభాగాన్ని తన సీమగానే భావించింది, ఇజ్రాయిల్ సీమకు అండించినట్టుగానే, ఈ భాగానికి పుష్కలంగా సాయం అందించినది. సేన, నౌక, యుద్ధవిమానం— అన్నీ ఇక్కడకు తెచ్చి, ఇక్కడి రాజ్యవు అనుమతిపై, ఆహ్వానంపై ఆక్రమించి అమెరికా ఉత్తరవియత్నాం చర్యలను ఎదుర్కొన్నది. ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి రష్యా-చైనాలు ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతవని అన్నారుగాని అవని జరగలేదు. జరగకున్నా, ఉత్తరవియత్నాం సజీవంగా నిల్చివున్నదిగనక, తనపని చాలవరకు తీరిందిగనకనూ— ఇక ఏం చేసినా ఫలితం ఒకటేగనకనూ యుద్ధవిరమణ చర్చలకు దిగింది.

అవల పశ్చిమాసియాలో తాను సాయపడిన ఇజ్రాయిల్ సీమ రష్యా-అరబ్బు రాజ్యాల సంయుక్త శక్తిని ఎదిరించి నిల్చింది. ఇక్కడ తాను సాయపడిన దక్షిణ వియత్నాంలో ఆ భాగం కమ్యూనిస్టు గెరిల్లాల ప్రభుత్వ వశమైవున్నది. ఆ ప్రభుత్వ ప్రతినిధులు యుద్ధవిరమణ చర్చలలో పాల్గొంటున్నారు తాత్పర్యం? ఉత్తరవియత్నాం దాసోహం అనలేదు సరికదా, దక్షిణవియత్నాం కమ్యూనిస్టు గెరిల్లాల వ్యవహారం బలపడింది.

పశ్చిమాసియాలో, ఇజ్రాయిల్ సీమను నిర్మూలించడం సాధ్యంగాదని రష్యా గుర్తెరిగి అరబ్బులకు తెలియజేసినట్లే, ఇక ఉత్తరవియత్నాం మారణహోమం సాగిస్తే అఖ్యాతిమినహా మరేమి లేదుగనక, రష్యా-చైనాల సాయంతో ఆ రంగంనుండి నిష్క్రమించవలెనని అమెరికా సంకల్పించుకున్నది.

రహస్యంగా ఉత్తరవియత్నాంతో ఒక శాంతి సంధిపత్రం వ్రాసుకోవడంకూడా జరిగింది. దాని వివరాలు రహస్యంగా తెలుసుకున్న దక్షిణ వియత్నాం అందులోని కొన్ని అంశాలను ఆక్షేపించింది. అంతేగాక అమెరికాలోకూడా పరిపాలకవర్గం అభ్యంతరాలను కొన్నిటిని లేవదీస్తున్నదని తెలిసింది. అంతట దానిని 'అహమత్ బాకా' లో వుంచి, అమెరికా మళ్ళీ ఉత్తరవియత్నాంపై ఘోరంగా దెబ్బతీసింది. రష్యా-చైనాలు ఖండించినవి. లోకం అంతటా అమెరికా చర్యను ఖండించారు. మన రాయబార కార్యాలయానికి సంబంధించిన భవనం ఉత్తరవియత్నాం దాడులలో దెబ్బతిన్నది; ఇటువంటివే మరికొన్ని ఘటనలు జరిగినవి అందువల్ల అమెరికా దాడులపై మరింత ఆగ్రహం కలిగింది.

ఇక జరగవలసింది మళ్ళీ శాంతి చర్చలు, దాడుల ఆపడం. ఈసారి ఏమవుతుందో చూదాం.

ఎన్నిసార్లు యుద్ధం ఈ రంగాన ఆగిపోతుందనుకున్నామో, లెక్క వున్నదా? ఇదొక చిత్రం

## వారం..వారం..

చుండి జగన్నాథం

ప్రపంచంలోనేగాదు చిత్రం, మన దేశంలోనూ చిత్రంగా జరగడంలేదా? అందరికీ అన్నవస్త్రాదులిచ్చే ఉద్యమం సవ్యంగా సాగడంలేదు. ఉన్నకొంతైనా నోరుగలవానికి లభిస్తున్నది వారికోవారికే పోనువస్తే 'తనదాకా అల్లవరదు.' గదా!

—కొరవ 10వ పేజీలో

కళ్ళద్దాల బెడదలేని

## కాంటాక్ట్‌లెన్స్

—ఒక క్రొత్తప్రక్రియ

కళ్ళద్దాలు కొందరికి అలంకారం; మరి కొందరికి వికారం! అందరికీ కళ్ళద్దాలు అందగించవు. ముఖ్యంగా పెళ్ళికాని అమ్మాయిలకు సోడాబుడ్డి అద్దాలు ఒక పెద్ద డిస్‌క్వాలిఫికేషన్! అద్దాల మందం పెరిగే కొద్దీ అమ్మాయి అందం తరిగి, పెళ్ళి అవకాశాలు మరుగవుతుంటాయి. దళసరి అద్దాలవల్ల ఎన్ని పెళ్ళిచూపులు విఫలం కాలేదు?


అందంకోసం, అలంకరణకోసం అద్దాలు తగిలించుకునేవారు వుండవచ్చు. కానీ అది ఒక్కోసారి ప్రమాదానికి దారితీసే అవకాశంకూడా వుంటుంది. ఐనా యిటీవల అద్దాల ఫ్యాషను తగ్గిపోతూంది. నల్ల కళ్ళద్దాల గిరాకీ పెరిగేకొద్దీ సాదా కళ్ళజోడు రంగంనుంచి నిష్క్రమించేస్తూంది. అవసరమైతేతప్ప, అనివార్యమైతేతప్ప కళ్ళజోడుజోలికి చాలామంది పోవడంలేదు. చత్వారమో, మరేదైనా కళ్ళజబ్బో వుంటే విధిగా అద్దాలు పెట్టుకోవల్సి వస్తూంది.

అట్టాంటివారికి ఒక తరుణోపాయం— కాంటాక్ట్‌లెన్స్ ఇవి కళ్ళద్దాలుకావు; కానీ వాటికన్నా ఎక్కువ ఉపయోగకారి. అద్దాలు ముక్కుమీద బరువును మోపుతాయి. ఈ లెన్సెస్ ఆ బరువును తొలగిస్తాయి. అద్దాలు దృష్టి వైశాల్యాన్ని తగ్గిస్తాయి. ప్రక్కచూపులు చూడడానికి వీల్లేదు; క్రీగంటి చూపులు ప్రసరించడానికి కుదరదు. పైగా, నాలుగు చినుకులు రాలాయనుకోండి; ఇక అద్దాలు ముడిచి జేబులో భద్రపరచుకోవల్సిందేగదా! దుమ్మూధూళీ వస్తే తీసి తుడుచుకొంటుండాలి. అసలే

—కొరవ 8 వ పేజీలో


# మీకు గుర్తు చేసేందుకే

(వ్యక్తిగత విషయము)



మా దగ్గరకు వద్దామని, డ్యూటీలో ఉన్న డాక్టరును కలుసుకుందామని మీరు అనుకుంటున్నారేమో. ఇది మీకు గుర్తు చేసేందుకే! తప్పకుండా రండి.

తెలుసుకోవలసినవి మరికొన్ని విషయాలున్నాయేమో! తరపా దరపా అనుమానం వస్తోందేమో! మీకు తెలియకుండా ఏదో ఒక ఆలోచన మిమ్మలను బాధిస్తోందేమో. ఏదేమయినా డాక్టరును సంప్రదించటం మీకు తోడ్పడుతుంది.

దీని గురించి అవసరమయినంత మీరు చదివి ఉండకపోవచ్చు! అన్ని విషయాలు, అందులో మీ అంతరంగిక విషయాలు అచ్చుతో చర్చించే వీలులేదుకదా మరి. వృత్తిరీత్యా నిపుణునితో జరిపే చర్చలకు దీటయినది లేదు.

ఇప్పుడు కుటుంబ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించటం అవసరం

davp 72/458

# జింక్ లోపంవల్ల వరి దిగుబడుల తగ్గుదల

ఇటీవల ఎక్కువ పండించే వరి, గోధుమ, జొన్న, మొక్కజొన్న రకములపై రసాయనిక ఎరువుల ప్రభావమును గురించి తెలుసుకొనుటకు భారత వ్యవసాయ పరిశోధనాపరిషత్తు దేశ వ్యాప్తముగా పరిశీలనను కొనసాగించింది. మామూలుగా ఎక్కువ పంటలు పండే 30 జిల్లాలలోను, వర్షాధారముతో పంటలు పండించే 20 జిల్లాలలోను పరిశీలనలు జరిగాయి. అంతకుముందు స్థానికముగా పండించే మంచి రకములకు ఒక మోస్తరుగా ఎరువులను వేసి పోల్చగా పైన పేర్కొనిన క్రొత్తరకములకు నత్రజని ఎరువులను వేసినప్పుడు ప్రతి కిలో ఎరువుకు రెట్టింపు పంట పండినట్లు తేలింది.

భాస్వరము తక్కువగా వున్న నేలలో వరిపంటకు సరఫరాచేసిన ప్రతి 60 కి. గ్రా॥ భాస్వరమునకు అదనముగా 910 కి. గ్రా॥ వరిపంట పండినట్లు తేలింది. మధ్యరకముగా భాస్వరము వున్న నేలలో ఇదే ఎరువును సరఫరా చేసినప్పుడు అదనముగా 602 కి. గ్రా. పంట పండినట్లు తేలింది.

అదేవిధముగా ఒకే నేలలో ఏడాది పొడవునా రెండు లేక మూడు పంటలను పండించి చూసినప్పుడు హెక్టారుకు 10 టన్నులకు పైగా పంట పండినట్లు తేలింది. వరుసగా మొక్కజొన్న, గోధుమ, శనగ పంటను పండించి హెక్టారుకు 15.3 టన్నుల పంట పండించగలిగారు.

### రైతులోకం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయపు పరిశోధనల ననుసరించి నేలలో సూక్ష్మ పోషకపదార్థమైన తుత్తునాగము (జింక్) లోపించుటవలన వరి, మొక్కజొన్న పంటల దిగుబడి తగ్గిపోయినట్లు తేలింది. నీటిపారుదల ద్వారా వరిని పండించే ప్రాంతములలో వరిచేలకు పెట్టే నీటిలో నూటికి 50 వంతుల నీరు నేలలో ఇంకిపోవుట, మొదలైనవాటిద్వారా వృధా అవుతూన్నట్లు తేలింది. బెంటోనైట్ మొదలైన ద్రవ్యమును వుపయోగించి, నీరు వృధాగా ఇంకిపోకుండా చేయవచ్చునని కనుగొనబడింది.

వరిమొక్కలు పిలకలుపెట్టు సమయంలోను, చేను పూతమీద వుండే సమయములోను వరిచేనులో తగినంత నీరువుండాలి. ఈ సమయములో నీరు లోపించినప్పుడు పంట దెబ్బతింటుంది. అదేవిధముగా పొట్టి గోధుమ రకములకు కిరీటపువేరు పెట్టు సమయములోను, చేను పూతమీద వున్నప్పుడు, గింజ తయారగు సమయములోను తగినంత నీరు సరఫరాకావాలి.

పంజాబ్ విశ్వవిద్యాలయములో జరిపిన పరిశోధనల ననుసరించి గోధుమ వెన్నుతీసిన తరువాత నేలలో తగినంత తేమ లేకపోయినట్లయితే హెక్టారుకు 3 నుండి 5 క్వింటాలుల పంట తగ్గగలదని అంచనావేయబడింది. పొట్టి గోధుమ విత్తనములను నేలలో 4 నుండి 5 సెం. మీ॥ లోతులో నాటినప్పుడే మంచి పంటనిచ్చునట్లు నిర్ధారణ చేయబడింది.

వేరువేరు వాతావరణ- భూసార పరిస్థితులు కలిగిన 24 కేంద్రములలో మెట్ట వ్యవసాయముపై ఒక సమన్వయీకృత పరిశోధనాపథకము భారత వ్యవసాయ పరిశోధనాపరిషత్తుచే కెనడా సహకార

—కొరవ 10వ పేజీలో

# కొత్తకొత్త సేద్యపు పరికరాలు

భారతదేశపు రైతు పశుయుగాన్ని యంత్రయుగంగా మార్చుతున్నాడు. పంజాబు రైతు వ్యవసాయ యంత్రీకరణ సాధించాడు. భూమిలో వున్న సత్తువను బయటికి లాగడానికి యంత్రాన్ని ఉపయోగిస్తున్నాడు. రైతు నాగలి పట్టాలన్నా, విత్తాలన్నా, ఊడ్చాలన్నా, కొయ్యాలన్నా నడుమును విరుచుకోవాలి. శ్రమ అధికం. ఫలితం తక్కువ. దీనినుండి తప్పించుకోవాలంటే తరణోపాయమేదీ? వ్యవసాయ యంత్రీకరణే దీనికి విమోచనమని రైతు తెలుసుకొన్నాడు. దేశ జనాభ పెరుగుదలదృష్ట్యా సంవత్సరానికి మూడు లేక నాలుగు పంటలు పండించే కాలం వచ్చింది. సకాల పైరు ఎంతో అవసరం. ఊడ్పుటలో ఒకరోజు ఆలస్యం దేశానికి ఒకరోజుకు సరిపడే గింజలు నష్టం. కనుక యంత్రీకరణ దేశ వ్యవసాయరంగంలో ఖర్చు తగ్గించుటకంటే, భారత ప్రజలకు సరిపడే తిండిగింజలను పండించుటలో ఉపయోగపడే ఒక సాధనం.

### దమ్ము(దుక్కి)చేసే పనిముట్లు

దేశవాళీ నాగలి నేలను చీలుస్తుంది తప్ప పెళ్లను తిరుగవేయదు. పచ్చిరొట్టను (green manure) మట్టిలో కలపాలంటే దేశవాళీ నాగలి ఉపయోగపడదు. ఏపుగా పెరిగిన పచ్చిరొట్టను (5-6 అడుగుల) కోసి దున్నే రైతులున్నారు. పొడుగాటి అడ్డమీద టిక్కి లాగిస్తే పచ్చిరొట్ట (green manure) విరుగుతుంది లేక వంగుతుంది. అపై ఇనుపనాగలిచే (మౌల్డ్ బోర్డు నాగలి) కాని లేక బోదు నాగలిచే గాని లేక డిస్కు నాగలిచే దున్నిస్తే పచ్చిరొట్ట బాగా భూమిలో కలిసి చివికిపోతుంది. మురగుదమ్ము (puddling) లోతైన గల్లరేగడినేలలు తప్ప మిగతా నేలలకు అనువైనది. శ్రమను తగ్గించి, నేల బురదమయం చేయడానికి ఇనుప నాగళ్ళు, బోదు నాగళ్ళు డిస్కునాగళ్ళు, పడ్లరు, రోటవేటరు, ట్రాక్టరు కేజీ చక్రాలు ఎంతో అనుకూలం. ట్రాక్టర్ల వ్యవసాయానికి పడ్లరు, రోటవేటరు, కేజీ చక్రాలు మురగుదమ్ము (puddling) చేయడానికి అనువైనవి. ఎండుదుక్కి చేయడానికి ట్రాక్టర్ల డిస్కునాగలి, డిస్కు గుంటక, మరనాగలి, ట్రాక్టరు దంతి ఏదైనా అవసరం. పచ్చిరొట్ట కలియదున్నడానికి ట్రాక్టర్ లేక కేజీ చక్రాలు అనువైనవి.

శ్రీ సి. చంగల్ రాయలు
అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ అగ్రానమిస్టు

### విత్తు సాధనాలు

అడుసులో విత్తనము ఎదబెట్టే వరిగొర్రు కటక్‌లో నున్న కేంద్రీయ వరి పరిశోధనా స్థానములో కనుగొనబడినది. మెట్టవరిని ఎదబెట్టడానికి ఎరువుతోగూడా విత్తేగొర్రు వాడుకలోనికి వచ్చింది. మనీలాలో నున్న అంతర్జాతీయ వరి పరిశోధనాకేంద్రం మొలకెత్తిన విత్తులను ఎదబెట్టుటకు వరిగొర్రు కనుగొన్నారు. ఎనిమిది వరసలు ఒకమనిషి ఒకేసారి ఎదబెట్టి, నాలుగు ఎకరాలు పూర్తిచేయవచ్చు. కాని నాలుగు ఎకరాలు ఊడ్చాలంటే 40 మంది కావాలి. ఫలసాయం నాటిన పొలంకంటే ఏమాత్రం తగ్గదు

### నారునాటు సాధనాలు


ఇంగ్లాండులో కొయ్యతో చేయబడిన వరినాటు సాధనం కనుగొనబడినది. ఇద్దరు పనిచేసే ఈ సాధనం రోజుకు 2½ ఎకరాలు నాటుతుంది. ఒక ఎకరా నాటడానికి 10 మంది కావాలి. కాని జపాన్‌లోనున్న కుబోటా సంస్థచే కనుగొనబడిన నాటే యంత్రం ఒకరిచే 1½ ఎకరావరకు రోజుకు నాటవచ్చును.

### అంతర్ కృషి సాధనాలు

పొలాల్లో నాటిన వరిచేల్లో జపాన్ రోటరీ వీడరు కలుపుఖర్చు తగ్గించడమే గాక ఫలసాయం పెంచుతుంది. మనీలాలో నున్న అంతర్జాతీయ వరిపరిశోధనా కేంద్రం కలుపు నివారణ యంత్రాన్ని కనుగొన్నది. ఎకరా కలుపు నివారణకు 6 మంది కావాల్సివుంటే దీంతో 1½ ఎకరా వరకు కలుపు తీయవచ్చును. ఈ యంత్రాన్ని

—కొరవ 10వ పేజీలో

గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు భూమిలో పోషక పదార్థములను చేర్చటం మాత్రమే కాదు, వివిధ పైరులకు కావలసిన సంపూర్ణ పోషణ నిస్తాయి. అదే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువుల ప్రత్యేకత!



చాలా రకాల ఎరువులు వాడితే

నత్రజని మురుగు నీటి ద్వారాను, వాయు రూపంలోను వృధా అయిపోతుంది. భాస్వరామ్లం రసాయనిక మార్పుచెంది పైరుకు అనుకూలంగా అందదు.

గ్రోమోర్ వాడి తేడా చూడండి

అమోనియా రూపంలో అందే నత్రజని భూమిలో నిలిచి పైరు పెరిగినంత కాలం వృధా చెందక లభిస్తుంది. భాస్వరామ్లం నీటిలో కరిగి పైరుకు చాలా అనుకూలంగా అందుతుంది.

గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీ డబ్బుకు మహత్తరమైన విలువను అందజేస్తాయి!




చేనుకు చేవ, రైతుకు రొక్కం— గ్రోమోర్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలోనున్న స్టాకిస్టు వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

# ఎన్. జి. ఓ. ల సభలోనా ఇంత అసభ్య ప్రసంగాలు?

...స్త్రీలు పట్ల మాకు సానుభూతి వుంది; వారి సమస్యల పట్ల మాకు సదవగాహన వుంది; ముఖ్య మన్న తీరకపోతే వారి భవిష్యత్తు అంధకారమౌతాయనే ఆందోళనా వుంది; వారి పోరాటం విజయవంతం కావాలనే దృఢాకాంక్ష వుంది; ఎన్జీఓ నాయకుడు శ్రీ ఐ. బి. రామకృష్ణ రావును ఉద్యోగం నుండి తొలగించడం అనుచితం, అన్యాయం, ఎన్జీఓల హక్కుల మీద ప్రభుత్వం చేసిన దాడి– అని మేము అభిప్రాయపడ్డాము. ఈ విధంగా వారి సమ్మెను దెబ్బకొట్టడానికి ప్రభుత్వం పూనుకోవడం మాకు విమర్శనీయమైంది; గర్హనీయమైంది.

అయితే– ఈ ఉద్యమంలో స్త్రీలు ఎన్జీఓలుగానే పాల్గొనాలని; ఎంత సుదీర్ఘమైన, సంక్లిష్టమైన పోరాటం సాగిస్తున్నా, వారు తమ బాధ్యతను, సంయమనాన్ని విస్మరించకూడదని; ఈ వేళ సమ్మె చేస్తూ ఆఫీసుల్తో తాత్కాలికంగా సంబంధాలను తెంపుకొన్నా, తాము ప్రభుత్వోద్యోగులమన్న వాస్తవానికి వారు దూరం కాకూడదని; తాము ప్రారంభించిన ఉద్యమం ఈనాడు ప్రజోద్యమంగా పరిణామం చెంది ఉధృతంగా రూపొందినా, అందులో తమ పాత్ర పరిమితులను, పరిధులను గుర్తెరిగి వ్యవహరించాలని– మా అభిప్రాయం, అభిమతం.

ఎన్జీఓలు ఈనాటి ఫోర్స్. స్వయంగా తమకాళ్ళమీద తాము నిలబడగల్గిన గణనీయమైన శక్తి. కాని ఎన్జీఓల చూస్తుంటే, వారి ఉద్యమవైఖరిని గమనిస్తుంటే తమ శక్తిని తాము గుర్తించలేని స్థితిలో వున్నారా

## 'జైఆంధ్ర' వార్తలు

అనిపిస్తుంది. రాజకీయవాదుల వలలో పడకుండా స్త్రీలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కాలేకపోతున్నారా అనుకోవలసివస్తుంది. ఎన్జీఓ సంఘం ఆధ్వర్యాన ఒక వేదిక నేర్పరిస్తే దాన్ని రాజకీయవాదుల దురాక్రమణకు వదిలేసి, ఎన్జీఓలు చేతులు ముడుచుకోవడం దారుణమనిపిస్తుంది; దౌర్భాగ్యమనిపిస్తుంది.

25 తేది నెల్లూరు వి. ఆర్. కాలేజిమైదానంలో ఎన్జీఓలసభ జరిగింది. బ్రహ్మాండమైన సభ దాదాపు మున్సిపాలిటి మైదానం జనార్ణవమైపోయింది. రాష్ట్ర ఎన్జీఓ సంఘ కార్యవర్గ సమావేశం నెల్లూర్లో జరిగిన సందర్భం లో సాయంకాలం ఎన్జీఓ నాయకుల్తో ఈ సభ ఏర్పాటుచేశారు. సభముందు ఎన్జీఓ ల నాయకుడు శ్రీ ఐ బి రామకృష్ణారావుతో ఊరేగింపు బ్రహ్మాండంగా ఊరేగింపు చేశారు ఉత్తేజకరంగా వర్ణించా ఊరేగింపు అంతవరకూ బాగానేవుంది; ఎంతో హుందాగా జరిగింది. కానీ సభావేదిక మీదికి వచ్చేటప్పటికి ఆ హుందాతనం గాలికి కొట్టుకపోయింది. ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుయ్యబట్టేవరకే ఆ సభ పరిమితమై వుంటే ఫర్వాలేదు. విమర్శలదాకానే అయితే స్త్రీల వేదిక నిషిద్ధంకాదు; కాని వ్యక్తిగత దూషణలక్కూడా అది వేదికయి కూర్చొంది రాజకీయవాదుల అసభ్య పంచాంగాలకు అది తావు అయింది!

సభను అధ్యక్షించి వుండాల్సిన జిల్లా ఎన్జీఓ సంఘాధ్యక్షుడు శ్రీ పి. జితేంద్రనాద్ బాబు స్వాగతం మాత్రం చెప్పి తప్పుకొన్నారు ఈ అసభ్య ప్రసంగాలకాయన అధ్యక్షుడు కానందుకు సంతోషించాలి! కాంగ్రెసు దూరు వదలిపెట్టకుండానే వేర్పాటు తెంచుకున్న జి. ప చేర్మన్ శ్రీ మేగోరి అధ్యక్షించారు. ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెసువారికి కరతలామలకాలుకదా!

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం మినహా పరిష్కారం లేదంటూ మేగోరి– మనజిల్లా శాసనసభ్యులు మంత్రిపదవులకోసం ముఖ్యమంత్రి ఇంటికి ప్రదక్షిణలు చేస్తున్నారని, అది జిల్లాకే తీరని అప్రతిష్ఠ అని వాపోయారు. మంత్రిపదవి యివ్వనర్లని అడుగడుగు దండాలుపెట్టి రావడమేమో? మంత్రిపదవులు, జిల్లాలో రాజకీయ ప్రాబల్యాలు వగైరాలు తప్ప వీరికి ఉద్యమ స్వరూపం రవ్వంతైనా సాక్షాత్కరించిందా?

స్త్రీల ప్రియతమనాయకుడు, శాసనసభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు ఆంధ్ర తెలంగాణాలమధ్య ఉద్యోగాల్లో, ఐమాక్స్ల్లో వున్న తేడాను లెక్కలక్కల్తోసహా నిరూపించారు పోలీసులుకూడా ఒక చెయ్యివేస్తే రెండు నిమిషాల్లో ఆంధ్రరాష్ట్రం వచ్చేస్తుం

—కొరవ 12వ పేజీలో



పామూరులో పిల్లల ప్రాయోపవేశం

## ఒంగోలు వుత్సవంలో వుద్రేకక్షణాలు

21 తేది ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఆందోళన సందర్భంలో గొప్ప వుత్సవము, పెద్దసభ జరిగాయి. ఉత్సవం జరగడం కాదు; నవంబరు 21 నాటి కిషాక సన్నివేశం మళ్ళీ ఎదురవుతుందా అనే వుద్రిక్త వాతావరణం ఒకటి రెండు సార్లు తొంగి చూసి, దైవవశాత్తు ఎటువంటి దుస్సంఘటనా లేకుండా పోవడం విశేషం.

ఒంగోలు కాల్పులకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన వుత్సవం ఇది. అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి, మాజీ మునిసిపల్ ఛేర్మన్ శ్రీ తాతా కన్నయ్య, మహమ్మద్ ఖాసిం ప్రభృతులు నాయకత్వం వహించారు. ఐదారు వేలమంది వ్యక్తులు వుత్సవంలో పాల్గొన్నారు. అద్దంకి గేటువద్ద బయలుదేరి హార్డింజిపేటగుండా ట్రంకురోడ్డు చేరిన వుత్సవం అనూహితంగా శ్రీ శృంగారపు సీతారామయ్యనాయుడు సినిమాహాలు వైపు మరలింది. అదుపు తప్పిపోయిన స్థితి ఏర్పడింది; హాలుకు రక్షణగా వుండిన సి ఆర్ పి సిద్ధమైంది. ఇంతలో సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ ఎ. రామమోహనరావు, తాలూకా మేజిస్ట్రేటు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు, విద్యార్థులు- పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వుత్సవం రైల్వేస్టేషను వైపుకు తిరిగింది. స్టేషను చూడగానే, నవంబరు కాల్పులు దాపులు స్మృతిపథంలోకి వచ్చాయేమో, వుత్సవకారుల్లో మళ్ళీ వుద్రిక్తత ద్యోతకమైంది. ఇక్బాల్ పాషా అనే విద్యార్థి స్టేషన్ పై జై ఆంధ్ర జెండా ఎగురవేశాడు. సి ఆర్ పి అప్రమత్తమైంది; మళ్ళీ కాల్పులు ఎక్కడ జరుగుతాయోనని అందరూ భయపడ్డారు కాని అధికార్లు ఇక్కడా నేర్పుగా సర్దుబాటు

—కొరవ 11వ పేజీలో



## వచ్చేటప్పుడు మీతోపాటు మీ భార్యను తీసుకురండి

కుటుంబ నియంత్రణ కేంద్రంలో మీరు చెప్పేనది వినేందుకు మేము సిద్ధంగా ఉన్నాం: మీ వ్యక్తిగత సమస్యలను తెలుసుకుని మీ వ్యక్తిగత జీవితంలో సహాయంగా ఉండే సలహాలు, ఇంకా ఎక్కువ సంతోషానికి దారితీసే సలహాలిచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మీరు దాపరికం లేకుండా మాతో మాట్లాడవచ్చు. ఏ ప్రశ్న అయినా, మీ మిత్రుల నడగడానికి సంకోచించే ప్రశ్నకూడా మమ్మల నడుగవచ్చు.

మీతోపాటు మీ భార్యను తీసుకురావటం మంచిది. ఆమె కూడా లేడీ డాక్టరుతో మాట్లాడుతారు. మిమ్మల నడగటానికి కూడా వెనకాడుతూ వచ్చిన సందేహాలను ఆమె నివృత్తిచేసుకోవచ్చు.

మీరు ఇంటికి తిరిగి వెళ్ళినప్పుడు వివాహ జీవితము మీకు మరింత సంతోషదాయకంగా ఉంటుంది. ఎందుకంటే....

మీ భార్యకు ఇప్పుడు మరింత మనోవికాసం కలిగింది



davp 72/459

# ...ఒంగోలు...

(శవపేటికోరవ)

...కాలా - పీసుమీద జండా ఎగురవేయాలని వ్యక్తుల్నిదాటిరాగా, పోలీస్ ...చింది. ఉత్సవం అదృశ్యమై ...క్సర్ ఆపీసు మీదుగా కొండమీద శివా...ముందర్ల ... మర్యాలో పీ అవాంతలూ జరగకుండా, శాంతియుతంగా ...వత్తైన ... శిక్షకి దణ్ణం పెట్టారు, ...యపతిదారు!

శివాలయం వద్ద సభకు శ్రీ వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. వృత ...ల ఆత్మశాంతికి మౌనప్రార్థనానంతరం ... వెంకటేశ్వరరెడ్డి ... విజయ ... తీర్మానానుసారం ప్రత్యేక రాష్ట్రం ... శాంతియుతంగా ఉద్యమం కొనసాగించగలమని ప్రకటించారు శాసనసభ్యుడు శ్రీ ... కొటయ్య తనను ... గెల్పించారు కాబట్టి, ... అనుసారం పోవడం తన ధర్మం ... ప్రత్యేకరాష్ట్రమే గౌరవప్రదమ... ప్రత్యేకరాష్ట్రోద్యమాన్ని ... ఉద్యమమంతం హాస్యాస్పద ... తాముకాని, ... మునుస్వామి కాని ... ఇకా కోటేశ్వరుడైన ... గోపాలనాయుడు మంత్రివర్గంలో ... ఉద్యమానికి వెన్నుపోటు పొడుస్తున్నారని శ్రీ కోటయ్య విమర్శించాడు. ...నుండి ముఖ్యని వ్యతిరేకిస్తూ, ... సభలో పాల్గొన్న తనను ...గెస్ నుండి తొలగించలేదని, అది తన ...దృష్టమని శ్రీ కోటయ్య నిర్వేదాన్ని ...కంఠేశాడు!

అద్దంకి ఎం. ఎల్. ఎ. శ్రీ దాసరి ...కాశం తాను ప్రత్యేకరాష్ట్ర వాదినేనని ...పించుకున్నాడు. తాను ఇంతకాలం హైదరాబాదులో ఎందుకు వుండవలసి వచ్చిందో వివరించాడు. ఎట్టి త్యాగాలకైనా ... సిద్ధమేనన్ కూడా అన్నాడు శ్రీ ...కాశం. జనసమా నాయకుడు, ఓం. ఎల్. సి శ్రీ ... లక్ష్మీనారాయణ, వైశ్య ... శ్రీ వెంకటేశ్వరరావు, జిల్లా అడ్ ... కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ...సం, న్యాయవాదుల శ్రీ మైనంపాటి ...కటేశ్వరరావు, శ్రీ బత్తుల సత్యనారాయణ, నెల్లూరు నాయకుడు శ్రీ టి. సి. ...డయ్య ప్రభృతులు వుపన్యసించారు. ...సనసభ్యులందరూ మూకుమ్మడిగా ...జీనామాచేస్తే, ప్రత్యేక రాష్ట్రం రాక ...పదని శ్రీ కొండయ్య అన్నారు.

ఒంగోలు శాసనసభ్యురాలు శ్రీమతి ...ంగారపు శివరత్నం ఉత్సవంలో ...సేపు నడచి, సభకు హాజరుకాగల ... చెప్పి వెళ్ళిపోయిందట. కాని ఆమె ...సభకు రాలేదు. దాంతో వక్తలందరూ ...మెను గుక్కతిప్పుకుండా విమర్శించిపారేశారు!

...ద్దమ ఒంగోలు ఎం. ఎల్. ఎ. లు ఎవరైనా రాజీనామా ఇస్తే, మూడవదిగా శ్రీమతి శివరత్నం గారిచేత తాను రాజీనామా యిప్పించగలనని శ్రీ శృంగారపు ...శారామయ్యనాయుడు చెప్పారు. ఎందువల్లనో ప్రత్యేకవాదులకు నాయుడుగారిపైన కోపం వున్నట్లుంది; అందువల్లనే ఆయన సినిమాహాలు పోలీస్ రక్షణలో వుంది.

## పతాకావిష్కరణ

24 తేదీ కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాలమీద పతాకావిష్కరణలు జరిగాయి. ...లాకాఫీసుమీద న్యాయవాది శ్రీ మైనంపాటి వెంకటేశ్వరరావు నాయకత్వాన ... గుర విద్యార్థులు; జిల్లాకోర్టుమీద ... ఎస్. ఆర్. శర్మ కళాశాల కమిటీ ...సిడెంటు శ్రీ ఎ. కోటేశ్వరరావు ప్రభృతులు; సబ్‌కోర్టువద్ద సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల విద్యార్థి యూనియన్ వైస్‌చేర్మెన్ శ్రీ ఎ. నాగేశ్వరరావు వగైరాలు; గవర్న...మెంటు హాస్పిటల్ వద్ద ... ఎన్. జి. ఓ. ...సం కార్యదర్శి శ్రీ బి. పూర్ణచంద్రరావు-

...న శత వర్ధంతి ... వ్యాసాలు జరిపారు. ...టికే పోలీస్ బందాలను తొలగించి, ...క్కరిని అరెస్టుచేసి, మేజిస్ట్రేటువద్ద హాజరు పరచ..., అందరూ బెయిల్ మీద విడుదల గావించబడినారు.

వారాని మృతికి సంతాపసూచకంగా 25 తేదీ ఒన్నూలో పాక్షికంగా హర్తాళ్ జరిగింది. న్యాయవాదులు, విద్యార్థులు, ఎన్. జి. ఓ. లతో ఒకచిన్న వూరేగింపు కూడా జరిగింది.

## ఆంధ్రబ్యాంక్ బ్రాంచి

పి. వి. ఆర్. మునిసిపల్ హైస్కూలు ఎదురు భవనంలో ఆంధ్రబ్యాంకి రెండవ బ్రాంచిని 25 తేదీ వుదయం మాజీ మునిసిపల్ ఛేర్మెన్ శ్రీ కాకా కన్నయ్య ప్రారంభోత్సవం జరిపారు. తొలుత గుంటూరు జిల్లాలోనే మొదటి బ్రాంచి ఒంగోలులో ప్రారంభించబడిందని, శ్రీ కె. గోపాలరావు గారి ఆధ్వర్యంలో బ్యాంకి ఎంతో అభివృద్ధిచెందిందని శ్రీ కన్నయ్య చెప్పారు. వ్యవసాయదారులకు వుదారంగా సహాయపడుతున్నందుకు బ్యాంకును అభినందించారు.

బ్యాంకి రీజనల్ మేనేజరు శ్రీ ఎ. రామదాస్ ప్రసన్నగుప్త ఇంగ్లీషులో ఇది 288వ బ్రాంచి అని, దేశంలో 272వ శాఖ అని చెప్తూ, బ్యాంకి 1973 లో స్వర్ణోత్సవం జరుపుకో బోతున్నదన్నారు.

శ్రీ బత్తుల సత్యనారాయణమ్మ టాకీసు వీరాంటు శ్రీ జగన్నాథదాసు కృషివల్లనే ఒంగోలుకు రెండవ బ్రాంచి వచ్చిందన్నారు. శ్రీయుతులు బి. రామచంద్రరావు, కరవది వెంకటేశ్వర్లు, గుర్జాల ఆదినారాయణ, బి. వెంకటేశ్వరరెడ్డి గారలుకూడా మాట్లాడారు. అందరూ బ్యాంకి స్థాపకులైన స్వర్గీయ పట్టాభి సీతారామయ్యగారిని సంస్మరించారు.

ఏజంటు శ్రీ జగన్నాథదాసు అహూతులకు స్వాగతం చెప్పారు; కొత్త బ్రాంచి ఏజంటు శ్రీ రామలింగశాస్త్రిని పరిచయం చేశారు.

కొత్త బ్రాంచి వుదయం 8 నుండి 10 వరకు; సాయంత్రం 3 నుండి 5 వరకు పనిచేస్తుందట.

## చీమకుర్తి పరిషత్

20 తేదీ శ్రీ వడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ఆంధ్ర ప్రజాపరిషత్తు ఈ క్రింది కార్యవర్గంతో ఏర్పాటు చేయబడింది

అధ్యక్షులు - రావిపాటి శేషగిరిరావు; ఉపాధ్యక్షులు - నుంకర రామకృష్ణారెడ్డి, వల్లపోతు వెంకటసుబ్బారావు; ప్రధాన కార్యదర్శి - శిలారి హనుమంతరావు; సహాయ కార్యదర్శులు - షేక్ బాషా, షేక్ అబ్దుల్లా సలాం.

---

## నోటీసు

ప్రస్తుతం కానిశెట్టి తాలూకా పిడుగుళ్ల కాపురస్తురాలు కర్నాటి కొండయ్య భార్య రమణమ్మ ఇచ్చిన నంతాయిషీమేరకు చేసిన ప్రకటన నా క్లెయింటు రాలి భర్త కొండయ్య మానసిక స్థితి సరిగాలేదని, ఆతని తాలూకు ఆస్తికూడా తాలూకా పెదఅన్నలూరు, వెంగపాడు మజరా, కమ్మవారిపాలెం గ్రామంలో భూములలో మా క్లెయింటు దారురాలికి ఆమె కొమారునిద్వారా సంక్రమించిన వగభాగము ఆస్తిన్ని ఆమె స్వాధీనము నిదానంలో వున్నది సదరు ఆస్తిని యెవరు పరాధీనముచేయుటకు హక్కులేదు. సదరు కొండయ్య చేత మోసముచేసి యెవ్వరైనా కాగితములు వాయించుకొన్నను అవి చెల్లనేరవు

—పి. ఆదినారాయణమూర్తి, అడ్వకేటు.

A HAPPY NEW YEAR TO ALL OUR CUSTOMERS

MODERN STORES
TRUNK ROAD,
NELLORE

Phone: 421 - Estd: 1944
Dealers:
BINNY - METTUR

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్సార, గుండెదడ, బ్లడ్‌ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును.
400 గ్రాముల సీసా రు 11-25 లు
200 గ్రాముల సీసా రు 6-00 లు
అన్ని మందుల షాపులలో దొరుకును.
జనార్దన ఆయుర్వేద నిలయం.
కలువాయ (పోస్టు). నెల్లూరు (జిల్లా)

కుటుంబ నియంత్రణ

గురించి మీకు సమగ్రంగా తెలుసునా?

తెలిస్తే ఇది చదవ నవసరం లేదు. తెలిసినా ఆమలులో పెట్టని వారిలో మీరు ఒకరయితే ఇది చదవాలి.

కొద్దిగా తెలిసి, అందువల్ల దానిని అవలంబించకపోయినవారయితే మమ్మలను కలుసుకోండి. మీ ప్రశ్నలకు సమాధానాలిచ్చేందుకూ మీ అనుమానాలు తీర్చేందుకు సందేహాలు పరిష్కరించేందుకు మేము ఉన్నాము.

డాక్టరు మీ సమస్యలు తెలుసుకుని, మీకు తగిన సలహాలిస్తారు. మీరే ప్రశ్న అయినా అడగవచ్చు.




davp 72/460

